



# కరపత్రం

SINCE 2014

సోమవారం ఏప్రిల్ 07 2025 | సంపుటి :0 | సంచిక :175 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో సీఎం భోజనం

»ఏప్రిల్ 6, శ్రీరామనవమి రోజున భద్రాచలంలో వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.
»అనంతరం కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకకు వెళ్లిన సీఎం.
»అక్కడ లబ్ధిదారుడు బూరం శ్రీనివాసరావు ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశారు.
»కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఉన్నతాధికారులు ముందు నుండి ఏర్పాట్లను పరిశీలించారు.



రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే... సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో ప్రజా ప్రతినిధులు భోజనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులు ఇప్పటికే పలువురు లబ్ధిదారుల ఇళ్లల్లో భోజనం చేశారు.ఇదిలా ఉండగా.. కొత్తగూడెం జిల్లా సారపాకలో సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో సన్నబువ్వ భోజనం చేశారు సీఎం రేవంత్ .
ఆదివారం ( ఏప్రిల్ 6 ) శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న సీఎం.. అనంతరం బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన బూరం శ్రీనివాసరావు ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశారు. లబ్ధిదారుని ఇంటిని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సహా జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారులు భద్రతా చర్యలను పరిశీలించారు. శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం... సారపాకలో సన్నబియ్యం భోజనం చేశారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ఇంటికి భోజనానికి విచ్చేయడంతో శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది.

## భాజపానే సన్నబియ్యం ఇస్తే.. దేశం మొత్తం ఎందుకివ్వట్లేదు?: మహేశ్‌కుమార్ గౌడ్



»తెలంగాణలో కేంద్ర ప్రభుత్వమే సన్నబియ్యం పంపిణీ చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఖండించారు.

2 లో

## కన్నుల పండువగా శ్రీరాముడి శోభాయాత్ర



హైదరాబాద్: శ్రీరామ నవమిని పురస్కరించుకొని హైదరాబాద్ మహానగరంలో శ్రీరాముడి శోభాయాత్ర వైభవంగా జరుగుతోంది. ధూల్‌పేటలో ప్రారంభమైన శోభయాత్ర కోఠి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగనుంది. జై శ్రీరామ్ నామస్మరణతో నగర వీధులు మార్మోగిపోతున్నాయి. నగర నలుమూలల నుంచి సీతారాములు, లక్ష్మణుడు, హనుమాన్ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొస్తున్నారు. ఈ రమణీయ ఘట్టంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

2 లో

## బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ఎదుట స్వయంగా హాజరవుతా: ఉత్తమ్



హైదరాబాద్: కృష్ణా, గోదావరి జలాలపై విచారణకు బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ఎదుట స్వయంగా హాజరవుతానని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిపై న్యాయవాదులు, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ ఆదివారం చర్చలు జరిపారు. కృష్ణా జలాల వివాదాలపై వాదనలు వినిపిస్తున్న న్యాయబృందంతో చర్చించారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో జరగనున్న విచారణ అంశాలపై ఆరా తీశారు. వాదనలు వినిపిస్తున్న న్యాయ బృందానికి పూర్తి సహకారం ఇస్తామన్న ఆయన.. వక్రీకృత నీటి కేటాయింపుల వల్ల తెలంగాణ ప్రజలు నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అసమతుల్యతను సరిదిద్దడానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ఒక్క అవకాశాన్ని కూడా వదులుకోబోమని తేల్చి చెప్పారు.

## రాములోరికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్

భద్రాచలం: భద్రాచలంలో సీతారాముల కల్యాణోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి సతీమణి గీతతో కలిసి హాజరయ్యారు. స్వామివారికి రాష్ట్రప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణ వేడుకను తిలకించేందుకు ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో ప్రాంగణమంతా రామ నామస్మరణతో మార్మోగుతోంది. తితిదే తరఫున ఛైర్మన్ బీఆర్ నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.



## బీజేపీ ప్రపంచంలోనే బలమైన రాజకీయ పార్టీ : కిషన్ రెడ్డి




»బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 6న నాంపల్లిలో బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.
»బీజేపీని తొలినాళ్లలో తక్కువచేసి చూశారు, అధికారంలోకి రావడం సాధ్యమేనా అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి అని గుర్తు.
»కానీ ఇప్పుడు బీజేపీ ప్రపంచంలోనే బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిందని చెప్పారు.

హైదరాబాద్ : బీజేపీని స్థాపించిన తొలినాళ్లలో చాలామంది పార్టీని తక్కువచేసి చూశారని, అధికారంలోకి రావడం సాధ్యమేనా అనే అనుమానాలు వ్యక్తమయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ అన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రపంచంలోనే బలమైన రాజకీయశక్తిగా మారిందన్నారు.

2 లో

## 'సంతకమైనా తమిళంలో చేయండి' - నేతల తీరుపై మోదీ ఆశ్చర్యం



»వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని.. తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని డీఎంకే ప్రభుత్వానికి ప్రధాని మోదీ సూచించారు.

2 లో

## భద్రాచలంలో వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం



2 లో

## ఎల్పీజీ వినియోగదారుల బదిలీ విధానం నిలిపివేత: గ్యాస్ కంపెనీల నిర్ణయంపై హైకోర్టు

»ఆయిల్ కంపెనీలు తీసుకొచ్చిన గ్యాస్ వినియోగదారుల బదిలీ, మార్కెట్ పునర్నిర్మాణం- వినియోగదారు బదిలీతో ప్రాంతాల వారీగా నిర్వహణ' విధానంపై హైకోర్టు మూడు వారాలపాటు స్టే మంజూరు చేసింది.

హైదరాబాద్:ఆ విధానం కొనసాగింపునకు సంబంధించి ఏజెన్సీలు లేవనెత్తిన అభ్యంతరాలపై పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లకు ఆదేశాలు జారీచేస్తూ విచారణను 16కు వాయిదా వేసింది.



2 లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం ఏప్రిల్ 07 2025

# మూడు కోచ్‌లతో మెట్రో రైళ్లు.. దేశంలో తొలి ప్రత్యేక కారిడార్ ఇదే!



దిల్లీ: దేశంలోనే తొలిసారి మూడు కోచ్‌లతో నడిచే మెట్రో రైళ్లు పట్టాలెక్కేందుకు రంగం సిద్ధమవుతోంది. దేశ రాజధాని దిల్లీ నగరంలో స్వల్ప దూరం ప్రయాణించేవారికి సేవలందించడమే లక్ష్యంగా ఈ తరహా రైళ్లు నడపనున్నారు. ఈ మేరకు ప్రత్యేక మెట్రో కారిడార్ నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ వెల్లడించింది. లజపత్ నగర్ – సాకేత్ జీ బ్లాక్ రూట్‌లో మూడు కోచ్‌ల రైళ్ల సర్వీసుల కోసం దీన్ని నిర్మిస్తున్నారు. దిల్లీ మెట్రో నాలుగో దశలో భాగంగా ఎనిమిది కి.మీల మేర ఈ ప్రాజెక్టు సిద్ధం చేస్తున్నారు.

‘రాజా బాబు’ ఓటమిని భరించలేకపోతున్నారు – కంగనా రనౌత్

కనెక్టివిటీని పెంచడం, ప్రస్తుతం ఉన్న కారిడార్లతో సులువుగా ఇంటర్‌ఛేంజ్ కోసం ఈ లైన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు డీఎంఆర్‌సీ అధికారులు తెలిపారు. స్వల్ప దూర ప్రయాణం చేసే వారి కోసం ఈ కారిడార్‌లో మూడు కోచ్‌ల రైళ్లు నడపుతామని చెప్పారు. ప్రయాణికుల రద్దీ అంచనాల ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో కోచ్‌లో దాదాపు 300 మంది (కూర్చొని, నిలబడి) ప్రయాణించవచ్చని, తద్వారా ఒక ట్రిప్‌లో 900 మంది గమ్యస్థానాలకు చేరుకోవచ్చన్నారు. కారిడార్‌లో ఎనిమిది స్టేషన్లు ఉంటాయని తెలిపారు. 2024 మార్చిలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగా.. 2028 నాటికి పనులు పూర్తయ్యే అవకాశం ఉంది.

# పోలీసు నియామకాల్లో అగ్నివీరులకు 20% రిజర్వేషన్లు.. ఏ రాష్ట్రంలోనంటే!



అగ్నివీర్‌లకు సంబంధించి హరియాణా ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. తమ రాష్ట్రంలో పోలీసు నియామకాల్లో అగ్నివీరులకు 20శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ వెల్లడించారు. అగ్నివీరుల నమోదు కోసం ప్రత్యేకంగా ఓ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ అధ్యక్షతన పంచకులలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి 2022–23లో 2,227 మంది, 23–24లో 2,893 మంది ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లలో చేరారని గుర్తుచేశారు. త్రివిధ దళాల్లో సర్వీసు పూర్తిచేసుకున్న అగ్నివీరుల భవిష్యత్తును కాపాడేందుకు తమ రాష్ట్రం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. నియామకాల్లో వారికి 20శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, దేశంలో ఈ తరహా నిర్ణయం తీసుకున్న తొలి రాష్ట్రంగా నిలిచిందన్నారు.

రాష్ట్రంలో చేపట్టే కానిస్టేబుళ్లు, ఫారెస్టు గార్డు, జైలు వార్డెన్ల నియామకాల్లో అగ్నివీర్‌లకు 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని గతేడాది అసెంబ్లీ ఎన్నికల ముందు భాజపా హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దిశగా చర్యలు చేపట్టిన ప్రభుత్వం.. హరియాణా అగ్నివీర్ పాలసీ–2024ను తీసుకువచ్చింది. తాజాగా 20శాతం మేర రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ప్రకటించింది. వీటితోపాటు స్వయం ఉపాధిని ఎంచుకునే వారికి అవసరమైన సబ్సిడీలను సైతం అందిస్తామని తెలిపింది.

# తల్లికి వేధింపులు.. ‘కారుణ్య మరణం’ కోసం రాష్ట్రపతికి కుమార్తె లేఖ

జైళ్ల శాఖలో పనిచేసే తన తల్లిపై అక్కడ ఓ సీనియర్ అధికారి లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడంటూ యూపీకి చెందిన యువతి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో తమకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం కనిపించడం లేదని తాజాగా ఆమె పేర్కొన్నారు. అధికారంలో ఉన్నవారితో పోరాడితే జీవితం ముగిసిపోతుందనే విషయం తనకు తెలుసునని.. అందుకే కారుణ్య మరణానికి సిద్ధమయ్యామని తెలిపారు. ఈ మేరకు అనుమతి ఇవ్వాలంటూ రాష్ట్రపతికి ఆ యువతి లేఖ రాశారు.వారణాసి డిప్యూటీ జైలర్‌గా పని చేసిన ఓ మహిళ ఇటీవల జిల్లా జైలు సూపరింటెండెంట్ ఉమేష్ కుమార్ సింగ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కొన్ని నెలలుగా వేధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఇదే విషయమై బాధితురాలి కుమార్తె కొన్ని రోజుల క్రితం లాల్‌పుర్ పాండేపుర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యాలయంలో తన తల్లిపై వేధింపులకు పాల్పడుతున్న ఉమేష్ సింగ్.. కులం పేరుతూ దూషిస్తూ తరచూ అవమానించేవాడని అందులో పేర్కొన్నారు.

మహిళా ఖైదీలను తీసుకొని అతడి ఇంటికి రావాలని అమ్మపై ఒత్తిడి చేసేవాడని.. అందుకు నిరాకరించడంతో బెదిరించడం మొదలుపెట్టాడని బాధిత మహిళ తనయ తెలిపారు. ఆ అధికారిపై అనేక వేధింపుల ఆరోపణలు ఉన్నప్పటికీ జైళ్ల శాఖ నుంచి క్లీన్‌చిట్ వస్తూనే ఉందని పేర్కొన్నారు. ఇటీవల కూడా ఉమేష్‌కు సంబంధించి కొన్ని అసభ్య వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయని, అయినప్పటికీ అతడిపై ఎటువంటి చర్యలు లేవని వాపోయారు. గతంలోనే చనిపోవాలని అనుకున్నప్పటికీ.. అలా చేస్తే ప్రజలు తన తల్లిని నిందిస్తారనే భయంతో వెనక్కి తగ్గానని చెప్పారు. ఉమేష్‌పై చర్యలు తీసుకోకుంటే తమ కుటుంబాన్ని నాశనం చేస్తాడని భయాందోళన వ్యక్తం చేశారు.

### ఎల్పీజీ వినియోగదారుల బదిలీ విధానం నిలిపివేత:

# గ్యాస్ కంపెనీల నిర్ణయంపై హైకోర్టు స్టే

మొదటిపేజీ తరువాయి

ఫిబ్రవరి 21న ఆయిల్ కంపెనీలు తీసుకువచ్చిన వినియోగదారుల బదిలీ విధానాన్ని సవాలు చేస్తూ శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్‌తోపాటు 33 గ్యాస్ ఏజెన్సీలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ ఇటీవల విచారణ చేపట్టి పై ఆదేశాలు జారీచేసింది.

పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. “ఏళ్ల తరబడి ఏజెన్సీలు రీఫిల్ సిలిండర్లను విక్రయిస్తున్నాయి. పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టి, సిబ్బంది నియామకాలు చేపట్టి వినియోగదారులకు సేవలు అందిస్తున్నాయి. ఈ దశలో కొత్త విధానం తీసుకువస్తే వీరికి నష్టం వాటిల్లుతుంది. 2018లోనూ ఈ కంపెనీలు మార్కెట్ పునర్నిర్మాణం, వినియోగదారుల బదిలీ విధానాన్ని ప్రవేశపెట్టగా.. ఏజెన్సీల పిటిషన్ల నేపథ్యంలో.. ఆ విధానం ఏకపక్షం, అసమంజమని పలు హైకోర్టులు కొట్టివేశాయి. ఆయిల్ కంపెనీలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేదు. ఈ దశలో మళ్లీ వినియోగదారుల బదలాయింపు విధానాన్ని తీసుకువచ్చాయి” అని వివరించారు. గ్యాస్ కంపెనీల తరఫున సీనియర్ న్యాయవాది బి.మయూర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ ఈ పిటిషన్ వేసే అర్హత ఏజెన్సీలకు లేదన్నారు. ఈ విధానంతో కొత్త పంపిణీదారులకు గిట్టుబాటు అయ్యేలా చూడాలన్నదే లక్ష్యమన్నారు. ఏజెన్సీలకు కంపెనీలతో సంబంధంలేదని చెప్పారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి.. గ్యాస్ కంపెనీలు తెచ్చిన కొత్త విధానంపై మూడు వారాలపాటు స్టే ఇస్తూ ఆదేశాలు జారీచేశారు.

# షార్క్‌లు ఉన్నాయ్.. ఆ దేశం వెళ్లొద్దు: అమెరికన్లకు ట్రంప్ హెచ్చరిక



ప్రముఖ పర్యటక కేంద్రంగా ప్రసిద్ధి చెందిన బహమాస్‌కు వెళ్లే తమ దేశస్థులకు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. అక్కడి వెళ్లే అమెరికా వాసులు.. నేరాలు, షార్క్ దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. వీలైతే అక్కడికి వెళ్లొదని కోరింది. ఈ మేరకు ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది.

కామన్వెల్త్ దేశాల్లో బహమాస్ స్వతంత్ర దేశం. పర్యటకంగానూ ప్రసిద్ధి చెందింది. అయితే.. అక్కడికి వెళ్లే పర్యటకులు లక్ష్యంగా ఇటీవల కొందరు దుండగులు దోపిడీలు చేస్తున్నారు. మహిళలపై లైంగిక వేధింపులు, హత్యలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ దేశానికి వెళ్లొద్దంటూ అమెరికా తన ప్రజలను కోరింది. మార్చి 31న ట్రావెల్ అడ్వైజరీ జారీ చేయగా.. తాజాగా వెలుగులోకి వచ్చింది.

**బ్రిటన్ సముద్రగర్భంలో రష్యా రహస్య సెన్సర్లు..!**

బహమాస్ సముద్ర జలాల్లో షార్క్ దాడుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. స్విమ్మింగ్, బోటింగ్ సమయంలో జాగ్రత్త వహించాలి. న్యూ ప్రావిడెన్స్, గ్రాండ్ బహమా దీవుల్లోని నసౌ, ఫ్రీపోర్ట్‌లో నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఆ ప్రాంతాలకు వెళ్తే జాగ్రత్తగా ఉండాలి అని అడ్వైజరీలో సూచించింది. అక్కడి అద్దె గదులు కూడా సురక్షితం కాదని.. ప్రైవేట్ సెక్యూరిటీ లేని చోట బస చేయడం మంచిది కాదని తెలిపింది.

పర్యటకులు మార్గదర్శకాలను నిర్లక్ష్యం చేసి తుపాకులు, ఆయుధాలు తీసుకెళ్తే చట్టరీత్యా నేరమని హెచ్చరించింది. నిబంధనలు అతిక్రమిస్తే ఎయిర్‌పోర్టులో పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని పేర్కొంది. అరెస్టు, జైలు శిక్ష, జరిమానా విధిస్తారని మార్గదర్శకుల్లో అమెరికా ప్రభుత్వం ప్రస్తావించింది.

# ‘ఫస్టియర్ ఎకానమీ స్టూడెంట్‌ని అడగండి’: ప్రధాని మోదీ విమర్శలపై చిదంబరం కౌంటర్



చెన్నై: తమిళనాడుకు కేంద్రం గతంలో కంటే నిధులు పెంచినప్పటికీ.. కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారంటూ ప్రధాని నరేంద్ర మోదీ(%ూవీ వీశీఎఱ%) చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థికమంత్రి పి.చిదంబరం స్పందించారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’లో పోస్టు పెట్టారు. “ప్రధాని సహా కేంద్రమంత్రులు 2004–14తో పోలిస్తే.. 2014–24 మధ్య కాలంలో తమిళనాడుకు అధికంగా నిధులు ఇచ్చామని పదే పదే చెబుతున్నారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో కంటే ఏడు రెట్లు నిధులు పెంచామని ప్రధాని చెప్పారు. ఫస్టియర్ ఎకానమీ విద్యార్థిని అడగండి. ‘ఎకానమీ మ్యాట్రిక్’ ఎప్పుడూ గతేడాది కంటే ఎక్కువగానే ఉంటుందని చెబుతారు. జీడీపీ గతంలో కంటే ఇప్పుడు పెరిగింది. కేంద్ర బడ్జెట్ మొత్తం మునుపటి కంటే పెరుగుతుంది. ప్రభుత్వ మొత్తం ఖర్చూలూ అంతే. మీ వయసు కూడా గతేడాది కంటే పెరిగింది. అంకెల పరంగా ఆ సంఖ్య పెద్దగానే కనిపించి ఉండొచ్చు. కానీ, జీడీపీ పరంగా లేదా మొత్తం వ్యయ నిష్పత్తి పరంగా అది ఎక్కువగా ఉందా?” అని ప్రశ్నించారు.

పోలీసు నియామకాల్లో అగ్నివీరులకు 20% రిజర్వేషన్లు.. ఏ రాష్ట్రంలోనంటే!

రామేశ్వరంలో పాంబన్ వంతెనను ప్రారంభించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. గత యూపీఏ పాలనలో కన్నా ఎన్డీయే పాలనలోనే ఎక్కువ నిధులు ఇస్తున్నట్లు చెప్పారు. 2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.900 కోట్లు కేటాయిస్తే.. ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600కోట్లు కేటాయించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలపై చిదంబరం కౌంటర్ ఇచ్చారు.

# భాజపానే సన్నబియ్యం ఇస్తే.. దేశం మొత్తం ఎందుకివ్వట్లేదు?: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో కేంద్ర ప్రభుత్వమే సన్నబియ్యం పంపిణీ చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఖండించారు. సన్నబియ్యం భాజపానే ఇస్తే.. దేశం మొత్తం ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. బండి సంజయ్ తీరుపై ఆయన మండిపడుతూ.. ప్రకటన విడుదల చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌లో రోజురోజుకీ అభద్రతా భావం పెరుగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టారాజ్యంగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని తెలిపారు.

“సొంత పార్టీలో గుర్తింపు కోసం, రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బండి సంజయ్ ఆరాటపడుతున్నారు. ఆయనకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కనిపించకపోవడం విడ్డూరం. సీఎం రేవంత్‌రెడ్డికి పాలనపై పట్టు వల్లే బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం లభించింది. హెచ్‌సీయూ అంశం ఉన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది. రాజకీయ అవసరాల కోసం బండి సంజయ్ హెచ్‌సీయూపై మాట్లాడటం సమంజసం కాదు”అని ప్రకటనలో పేర్కొన్నారు.

## కన్నుల పండువగా శ్రీరాముడి శోభాయాత్ర

మొదటిపేజీ తరువాయి

కేవలం నగర ప్రజలు మాత్రమే కాకుండా వందల సంఖ్యలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు కూడా శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ క్రమంలో రోడ్లన్నీ కాషారంగును పులుముకున్నాయి. శోభాయాత్ర దృష్ట్యా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మొత్తం 6.2 కిలోమీటర్ల మేర శ్రీరాముడి శోభాయాత్ర కొనసాగనుంది. ఈ నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశారు. మొత్తం 20 వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బీజేపీ ప్రపంచంలోనే బలమైన రాజకీయ పార్టీ : కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఏప్రిల్ 6న బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకుని నాంపల్లి బీజేపీ స్టేట్ ఆఫీస్ పార్టీజెండాను కిషన్ రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. అనేకమందిబీజేపీ కార్యకర్తలునక్సలైట్లు, పాకిస్థాన్ ఐఎస్‌ఐకు వ్యతిరే కంగా పోరాడి ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. ‘వర్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈ మూడు పార్టీలు ఓటు వేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపిం చేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీపడి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ‘ అని కిషన్ రెడ్డి అన్నారు.

# ‘సంతకమైనా తమిళంలో చేయండి’ - నేతల తీరుపై మోదీ ఆశ్చర్యం

మొదటిపేజీ తరువాయి

తమిళనాడుకు కేంద్రం నిధులు పెంచినప్పటికీ.. కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో కంటే ఏడు రెట్లు నిధులు పెంచామన్నారు. 2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.900 కోట్లు కేటాయిస్తే.. ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600కోట్లు కేటాయించిందన్నారు. రామేశ్వరంలోని పాంబన్ బ్రిడ్జ్ ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన.. డీఎంకే ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని.. తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాని మోదీ సూచించారు. తమిళ భాష, సంస్కృతిని ప్రపంచ నలుమూలలా విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కొందరు నేతలు సంతకాలను తమిళంలో చేయకపోవడం పట్ల ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కనీసం వాటినైనా తమిళంలో చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఇంజినీరింగ్ అద్భుతం**


21వ శతాబ్దంలో నిర్మించిన ఇంజినీరింగ్ అద్భుతం ‘పాంబన్ వంతెన’ అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెన ఆధునికీకరణ డిమాండ్ దశాబ్దాల నుంచి ఉందన్నారు. ప్రజలకు రవాణా పరంగానే కాకుండా ఉపాధి, ఆదాయవృద్ధికి కూడా ఇదెంతో ఉపయోగపడనుందని చెప్పారు.

**పాంబన్ వంతెన ప్రారంభం.. జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ**

“మా ప్రభుత్వం దేశానికే గర్వకారణంగా నిలిచే మూడు వంతెనలు నిర్మించింది. ముంబయిలో సముద్ర వంతెన, జమ్మూకశ్మీర్‌లో చినాబ్ వంతెన, పాంబన్ వంతెనలు అద్భుతమైనవి. ప్రపంచంలో అత్యంత ఎత్తైన వంతెనను చినాబ్ నదిపై.. దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెనను ముంబయిలో.. దక్షిణాదిలో రామేశ్వరం వద్ద వర్టికల్ రైల్వే వంతెనను నిర్మించాం. భారతరత్న అబ్దుల్ కలాం పుట్టిన గడ్డ రామేశ్వరం. టెక్నాలజీ, ఆధ్యాత్మికత కలగలిసిన పుణ్యభూమి” అని మోదీ పేర్కొన్నారు. గత పదేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ ఎంతో పురోగతి సాధించిందన్నారు.

# భద్రాచలంలో వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

మొదటిపేజీ తరువాయి



భద్రాచలం: శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలం లో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో శ్రీరామచంద్రమూర్తి సీతమ్మవారి మెడలో మాంగళ్య ధారణ చేశారు. మిథిలా మైదానంలో ఈ కల్యాణ క్రతువును ఆలయ పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులన్నీ రామ నామస్మరణతో మార్మోగాయి. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. తన సతీమణి గీతతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## కొత్త ఎత్తులతో పొత్తులతో దూసుకుపోతున్న

# దక్షిణ భారతీయ జనతా పార్టీ

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

**సాంప్రదాయ రాజకీయాలను కాదని ప్రత్యర్థుల పట్టునుండి సందు చేసుకుని దూరిపోతున్న కార్యశైలితో ప్రత్యర్థి పార్టీలకు సవాలు విసురుతున్న బిజెపి**

**BJP కొత్త జాతీయ అధ్యక్షుడి ఎంపిక మరో సంచలనం కానుందా !**



బిజెపి దక్షిణాది దండయాత్ర

భారతీయ జనతా పార్టీ రాజకీయ వ్యూహాలను అర్థం చేసుకోవడం ఎవరికి అంత ఈజీకాదు. 2014లో మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి తీసుకునే ప్రతి నిర్ణయం ఒక సంచలనమే.

కేంద్ర మంత్రివర్గం ఎంపిక మొదలు రాష్ట్రపతి ఎంపిక వరకు ప్రతి విషయంలో ట్విస్ట్.

వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఎంపికలోనూ బీజేపీ నిర్ణయాలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిన సందర్భాలు అనేకం.

తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షులు ఎవరనే చర్చ విస్తృతంగా సాగింది. ఇటీవల వక్ఫ్ బోర్డు చట్టంలో సవరణలపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా ఎస్పీ ఎంపీ, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ బీజేపీ ఇంకా తమ అధ్యక్షుడిని ఎంపిక చేసుకోలేని స్థితిలో ఉందంటూ ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలపై అదే స్థాయిలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కౌంటరిచ్చారు. ఇది పక్కనపెడితే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక నిజంగానే దేశం దృష్టిని ఆకర్షిస్తోంది. జేపీ నడ్డా కేంద్రమంత్రి వర్గంలో ఉండటంతో తిరిగి ఆయనను అధ్యక్షుడిగా నియమించే అవకాశాలు లేవు.

అమిత్ షాను మళ్లీ ప్రెసిడెంట్ చేసే ఛాన్స్ కనిపించడంలేదు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ పేర్లు వినిపిస్తున్నా వీరిద్దరూ ఇప్పటికే జాతీయ అధ్యక్షులుగా పనిచేశారు. శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్రమంత్రి వర్గంలో ఉండటంతో ఆయనను అధ్యక్షుడిగా నియమించే అవకాశాలు చాలా తక్కువ. ఉత్తరాది రాష్ట్రాల్లో బలంగా ఉన్న బీజేపీ దక్షిణాదిలో బలపడటమే లక్ష్యంగా పెట్టుకుంది.

### దక్షిణాదిపై దృష్టి పెట్టిన బిజెపి

కర్ణాటకలో బీజేపీకి ఢోకా లేదు.

తెలంగాణలో బలంగా ఉన్నప్పటికీ అధికారంలోకి రావడం కష్టంగా మారింది.

ఇక తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళలో తన బలాన్ని పెంచుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తోంది.

కేరళలో గతంతో పోలిస్తే బీజేపీ తన ఓట్ల శాతాన్ని పెంచుకుంది. తమిళనాడులో సైతం ఎవరూ ఊహించని రీతిలో 2024 లోకసభ ఎన్నికల్లో ఓట్ల శాతాన్ని పెంచుకోగలిగింది.

నెక్ట్స్ టార్గెట్ తమిళనాడులో డీఎంకేను గద్దె దింపడమే.

దీనికోసం భారీ ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది.

బీజేపీ తదుపరి జాతీయ అధ్యక్షుడిగా తమిళనాడుకు చెందిన వ్యక్తిని నియమిస్తుందనే ప్రచారం నేపథ్యంలో ఎవరిని నేషనల్ ప్రెసిడెంట్ చేయబోతుందో తెలుసుకుందాం.

### కొత్త అధ్యక్షుడి రేసులో అన్నామలై

బీజేపీ తమిళనాడు రాష్ట్రశాఖ అధ్యక్షుడు కె.అన్నామలై పేరు జాతీయ అధ్యక్షుడి రేసులో వినిపిస్తోంది.

మాజీ ఐపీఎస్ అధికారి అయిన అన్నామలై తన ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చారు.

2020లో బీజేపీలో చేరిన ఆయన పార్టీలో చాలా జూనియర్ అయినప్పటికీ అతడిలో నాయకత్వ లక్షణాలను గుర్తించిన కమలం పార్టీ 2021లో ఆయనను తమిళనాడు అధ్యక్షుడిగా నియమించింది. బీజేపీ అధిష్టానం నమ్మకాన్ని ఆయన వమ్ము చేయలేదు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించడమే కాకుండా డీఎంకే అవినీతిపై పోరాడుతూ వచ్చాడు. రాష్ట్రంలో పార్టీ బలాన్ని పెంచారు. దీనికి నిదర్శనమే 2 నుంచి 3గా ఉన్న బీజేపీ ఓట్ల శాతాన్ని 2024 లోక్‌సభ ఎన్నికల్లో 11 శాతానికి పెంచారు. మిత్ర పక్షాలతో కలిపి 18 శాతం ఓట్లు సాధించింది బిజెపి కూటమి.

సీట్లు గెలవకపోయినా బీజేపీ భారీగా ఓట్లు సాధించింది. దీనికి కారణం అన్నామలై.

ఉన్నత విద్యావంతుడు కావడంతో పాటు నాయకత్వ లక్షణాలు ఉండటంతో ఆయన పేరు జాతీయ అధ్యక్షుడి రేసులో వినిపించడానికి ప్రధాన కారణంగా చెప్పొచ్చు.

### కారణాలు ఇవే

తాజాగా తమిళనాడు బీజేపీ అధ్యక్షుడి రేసులో తాను లేనని ప్రకటించడంతో అన్నామలై బీజేపీ జాతీయ అధ్యక్షుడి రేసులో ఉన్నారనే ప్రచారానికి మరింత బలం చేకూరింది.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు అన్నామలై వంటి వ్యక్తిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి నుంచి తప్పిస్తున్నారంటే ఆయనకు అంతకటే పెద్ద పదవి వస్తుందనే చర్చ జరుగుతోంది.

తమిళనాడులో బీజేపీ ఎదుగదలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని దీనికోసం ఎన్నో కుట్రలు పన్నుతున్నారని బీజేపీ ఆరోపిస్తుంది.

ఈ నేపథ్యంలో తమిళనాడులో పార్టీ బలాన్ని పెంచుకోవడంతో పాటు అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకోవడం ద్వారా డీఎంకేను ఢీకొట్టాలనే ఎత్తుగడతో బీజేపీ ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. అన్నామలైను జాతీయ అధ్యక్షడిగా చేస్తే తమిళనాడుకు బీజేపీ అధిక ప్రాధాన్యత ఇస్తుందనే సంకేతాన్ని అక్కడి ఓటర్లుకు ఇవ్వడమే బీజేపీ ఆలోచనగా కనిపిస్తోంది.

ఈ దశలో అన్నామలై బీజేపీ జాతీయ అధ్యక్షుడు అయ్యే అవకాశాలను కొట్టి పారేయలేము.

అన్నామలైను బీజేపీ నేషనల్ ప్రెసిడెంట్‌గా నియమిస్తే అది దేశ రాజకీయాల్లో సంచలనమే అవుతుంది.

కనీసం బిజెపి సభ్యత్వం లేని, కార్యకర్తలు కాని అన్నామలై ను తమిళనాడు బిజెపి అధ్యక్షుడిగా, అస్సాంలో హిమంత విశ్వ శర్మ ను ఏకంగా ముఖ్యమంత్రిగా, ఆర్ ఎస్ ఎస్ సభ్యుడు కాని,బిజెపి సభ్యుడు కాని యోగి ఆదిత్యనాథ్ ను యూపీ ముఖ్యమంత్రిని చేసి, కాంగ్రెస్ నుండి వచ్చిన బొమ్మై ని కర్ణాటక ముఖ్యమంత్రిగా చేసిన చరిత్ర బిజెపి కి ఉంది.

కనీసం బిజెపి సభ్యుడు కాని రాజీవ్ చంద్ర శేఖర్ ను కేరళ బిజెపి అధ్యక్షుడిగా నియమించి కేంద్ర బిజెపి నాయకత్వం సరికొత్త ప్రయోగాలు చేస్తున్నది. కేరళలోని మునంబం అనే ఊరిలో 400 ఎకరాల క్రైస్తవుల స్థలం,అందులోని 700 ఇండ్లను వక్ఫ్ ఆక్రమిస్తే 175 రోజులుగా అక్కడ క్రిస్టియన్లు పోరాటం చేస్తున్నారు. కాంగ్రెస్ కమ్యూనిస్టుల రాజ్యం అయిన కేరళలో క్రైస్తవుల పోరాటానికి ఎలాంటి మద్దతు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారు. కేరళలో స్వంతంగా బిజెపి గెలిచిన ఒకే ఒక ఎంపి సురేష్ గోపి క్రైస్తవుల పోరాటానికి మద్దతుగా నిలిచి వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటులో పాస్ చేయించడంతో కేరళలో బిజెపి క్రైస్తవ చర్చ్ ల కూటమి రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా ఎంతో కొంత ప్రభావాన్ని చూపడం ఖాయం.

ఈ రీతిన తెలంగాణాలో కూడా సమర్థుడికే బిజెపి అధ్యక్ష బాధ్యతలు ఇచ్చి రాజకీయ సంస్కరణలు మార్చే ఆలోచనలో బిజెపి కేంద్ర నాయకత్వం ఆలోచన అని అంచనాలు వినిపిస్తున్నాయి. బిజెపి గెలుపే సత్యం అనే రీతిలో రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలనే పనిచేస్తున్నది. కుల మత ప్రాంత ఆలోచనా సరళిని మార్చి కుటుంబ పెత్తనంతో నడిచే పార్టీలను నిర్వీర్యం చేసి, అవినీతి వ్యతిరేక పోరాటం పేరుతో ప్రత్యర్థి పార్టీల నాయకులను దెబ్బతీసి, వారి స్వార్థ రాజకీయాలకు సమాధి కట్టే చర్యలతో సామాన్యుల,యువకుల, మహిళల మద్దతు కూడగడుతూ సాగుతున్న బిజెపి దూకుడుతో దక్షిణ భారతంలో బిజెపి పాగా వేయాలనే ప్రయత్నం చేస్తున్నది. ప్రాంతీయ పార్టీల,కుటుంబ పార్టీల ప్రతిఘటన బలంగా ఉంటే,జనం మద్దతుతో ఆ పార్టీలు బిజెపిని నిలువరించే పని చేయడం సహజం.

రాబోయే 2026 సం. దక్షిణ భారత దేశంలో బలమైన ముద్రను వేసి, అధికార పీఠం దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్న బిజెపి ఎత్తుగడలు ఎలా ఫలిస్తాయో చూడాల్సి ఉంది

## వాకర్స్ కోసం ఈసీఐఎల్ గేట్‌ను తెరిచి ఉంచాలి



**– మాజీ ఎమ్మెల్యేకు స్థానికుల వినతి**

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

ఈసీఐఎల్ ప్రజలు వాకింగ్ చేసేందుకు ఈసీఐఎల్ గేట్‌ను తెరచి ఉంచాలని ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్‌ను స్థానికులు కోరారు. ఈ మేరకు వారంతా ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఇవాళ మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలు ఎన్నో ఒత్తిడిలను ఎదుర్కొనేందుకు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపరుచుకునేందుకు వీలవుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. అందుకు మాజీ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా ఈసీఐఎల్, ఎన్ఎఫ్‌సి గేట్లను ప్రజలకు అందుబాటులో ఉంచేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు కార్యకర్తలు నవీన్ గౌడ్, రవీందర్, కంటేకర్, సంతోష్, మోహన్‌రెడ్డి, యాదగిరి, వెంకటేష్, వెంకట్, శంకర్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**



బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, అమరం సరస్వతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంజిత్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉషిగారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక లొంకకేసారం గ్రామం

**– హిందూ సంప్రదాయ పండుగలలో ముస్లింల సహకారం**
**– గత ఆరు ఏళ్లుగా వైభవంగా రాములోరి కళ్యాణం**



**కరపత్రం రామగిరి ప్రతినిధి రామగిరి ఏప్రిల్ 5.**

రామగిరి మండలం లొంకకేసారం గ్రామ నడిబొడ్డున నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్బంగా సీతారామ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. 10 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయంలో ఆరు సంవత్సరాల నుండి గ్రామస్తులు అందరూ కలిసి ప్రతి దైవ కార్యక్రమం సంతోషంగా, వైభవంగా జరుపుకుంటారు. మత సామరస్యానికి ప్రతీకగా లొంకకేసారం గ్రామం చెప్పవచ్చు. తెలంగాణ ఏర్పడిన తదుపరి ఏర్పడిన చిన్న నూతన గ్రామ పంచాయతీ మొదటి సర్పంచిగా ఎన్నికైన ముస్లిం మతానికి చెందిన ఎండి మంజూరుతో పాటు, ఇతర ముస్లిం గ్రామస్థులు ప్రతి హిందూ పండగ, పూజలు, ఉత్సవాలలో లొంకకేసారం గ్రామ ప్రజలలో మమేకమై అన్ని రకాలుగా సహకరిస్తుంటారు. యధావిధిగా ఈ సంవత్సరం కూడా జరిగే ఉత్సవాలలో పాల్గొన్న భక్తులు గ్రామ ప్రజలందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని కార్యక్రమం ఖర్చులకు తమ వంతు శక్తికొలది ధన, వస్తు రూపేనా చందాలు పోగేసుకుని సంతోషంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈయేడు కూడా ఆలయ పూజారి కోవెల శ్రీనివాసాచార్యులు, అర్చకులు కంజర్ల వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోత్తంగా, వేద మంత్ర ఉచ్చరణలతో వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించగా ఒజ్జ స్వర్ణలత-సురేష్ దంపతులు రాముని తల్లి తండ్రులుగా, వీరవేని సౌందర్య-శ్రీనివాస్ దంపతులు సీతాదేవి తల్లితండ్రులుగా వ్యవహరిస్తూ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ వేదిక ముందు కూర్చుండి ఆలయ కమిటీ సేవకులు అందించిన రామరసం సేవిస్తూ కళ్యాణం అయ్యేంతవరకు భక్తిశ్రద్ధలతో తిలకించి, కళ్యాణం అనంతరం స్వామివార్లను దర్శనం చేసుకుని కట్న కానుకలు సమర్పించుకొని, అక్షింతలు తీసుకొని, ప్రసాద భోజనాలు స్వీకరించారు.

## ఇళ్ళందకుంట ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా...ప్రణవ్..

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఏప్రిల్ 6**

**– పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ప్రణవ్.**
**– జై శ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిన ఇళ్ళందకుంట.**
**– అన్నదాన కార్యక్రమ నిర్వాహకులను అభినందించిన ప్రణవ్.**
**– కళ్యాణానికి వచ్చిన భక్తులకు మంత్రి పొన్నం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిక పంపిణీ.**





అపర భద్రాద్రిగా పేరొందిన ఇళ్ళందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ వేడుకలో పాల్గొన్నారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని,కళ్యాణ మండపంలో పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. భక్తుల రామనామస్మరణల మధ్య అభిజిత్ లగ్నంలో సీతమ్మ వారి మెడలో రామయ్య తాలిబొట్టు కట్టారు. హుజురాబాద్ ప్రజలు సుఖ సంతోషాలతో,అష్టైశ్వర్యాలు చేకూరాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇళ్ళందకుంట ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,త్వరలోనే ఆలయ కమిటీతో చర్చించి తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,నిధులు కేటాయిస్తామని తెలిపారు.

### భక్తులకు ఉచిత మజ్జిక పంపిణీ..

కళ్యాణానికి వచ్చే భక్తులకు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిక పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ప్రణవ్. వేసవి దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### అన్నదాన కార్యక్రమం గొప్ప కార్యక్రమం

కళ్యాణానికి వచ్చే భక్తులకు ఉచితంగా అన్నదానం చేయడం పట్ల జమ్మికుంట రైస్ మిల్లర్ల,కాటన్ ఇండస్ట్రీస్,పారబాయిల్డ్ రైస్ మిల్లర్లను ఇతర దాతలను అభినందించారు ప్రణవ్. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని కోరారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించారు.

# మద్నూర్ లో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కరపత్రం మద్నూర్ ఏప్రిల్ 06**
మద్నూర్ మండల కేంద్రంలో బిజెపి శాఖ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరుణతార, మండల అధ్యక్షులు తుకారం, కృష్ణ, సంతోష్, రమేష్,అజయ్, సుభాష్, బాలకిషన్,శ్రీపద్, అంజయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు...









**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
బోధన్ పట్టణంలో శ్రీ రామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఆదివారం శ్రీ రామ నవమి సందర్భంగా పట్టణంలోని గంజ్ లో, చావిడీ వద్ద, శక్కర్ నగర్ రామాలయాలలో ప్రత్యేక పూజలు చేపట్టారు. శక్కర్ నగర్ లోని శ్రీ రామ మందిరంలో ఘనంగా సీతా రాముల కల్యాణ మహోత్సవం చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు విశ్వనాథ్ పర్యవేక్షణలో అర్చకులు ప్రవీణ్ మహారాజ్ వేద మంత్రోచ్చారణల నడుమ రీటా అగర్వాల్-గోపాల్ రావు దంపతులు కల్యాణం నిర్వహించారు. ఏసీపీ శ్రీనివాస్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణ మహోత్సవం పాల్గొన్నారు. బోధన్ కోర్టు న్యాయమూర్తి సాయి శివ, తహసీల్దార్ విఠల్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దంపతులు తూము పద్మ శరత్ రెడ్డి, పట్టణ సీఐ వెంకటనారాయణ లు శ్రీ రామ ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

## కోట్లాదిమంది కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ భాజపా... మండల అధ్యక్షులు సాయికిరణ్




**కరపత్రం బీర్కూరు ఏప్రిల్ 06**
దేశంలో కోట్లాదిమంది కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ భాజపా పార్టీ అని, 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధి పథంలో నడుస్తుందని బీర్కూర్ పార్టీ మండల అధ్యక్షుడు సాయికిరణ్ అన్నారు. ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుని పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1984 సంవత్సరంలో రెండు ఎంపీ సీట్లతో మొదలైన బిజెపి రాష్ట్రాలలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమైందని, రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మక్కన్న, నాయకులు శ్రీనివాస్, యోగేష్, పోచుగొండ, బసవరాజ్ ,సాయిబాబా, శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ లో ఘనంగా సీతారాముల కళ్యాణం

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
బాన్సువాడ పట్టణంలోని శ్రీరామ కాలనీలోని రామాలయంలో రామనవమిని పురస్కరించుకొని సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగ కన్నుల పండుగగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని అందంగా అలంకరించి, వేద మంత్రోచ్చారణల మధ్య రాముడికి అభిషేకాలు నిర్వహించి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రమాకాంత్ దంపతులు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పెద్దలుగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని శ్రీనివాసరావు దంపతులు ఆధ్వర్యంలో





నిర్వహించే అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహా ప్రసాదాన్ని స్వీకరించారు. రామనవమి వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, యువ నాయకులు కాసుల రోహిత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణమూర్తి, లక్ష్మారెడ్డి, దేవి కృష్ణ ప్రసాద్,, ప్రసాద్, సాయిబాబా,మోహన్ రెడ్డి, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి మనోజ్ఞను సత్కరించిన యూత్ సభ్యులు



**కరపత్రం చందుర్ ఏప్రిల్ 06**
చందుర్ మండల కేంద్రంలోని రామాలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు గంగయ్య కుమార్తె సాయి మనోజ్ఞ భరతనాట్యం చేసి తన ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు సాయి మనోజ్ఞను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాడ్కోల్ లో ఘనంగా బిజెపి ఆవిర్భావ సంబరాలు



**కరపత్రం బాన్సువాడ ఏప్రిల్ 06**
బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో ఆదివారం బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ నాయకులు బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ రెండు సీట్లతో ప్రారంభమై నేడు 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీ కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి వారిని చైతన్యపరిచినట్లయితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమ్ రెడ్డి, నాగరాజు, రాజిరెడ్డి, సుధాకర్, అరుణ్, శ్రీకాంత్ ,మోహన్, ప్రభాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నస్రుల్లాబాద్ లోఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు..

**కరపత్రం నసురుల్లాబాద్ ఏప్రిల్ 06**



నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు సున్నం సాయిలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో సాగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా కార్యకర్తల కృషితో పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ దొరబాబు, నాయకులు రామన్న యాదవ్, శ్రీనివాస్, యాదగిరి గౌడ్, మహేష్, గంగాధర్ గుప్తా, పెద్ద మల్లేష్, సాయి కృష్ణ, సాయిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామనవమి వేడుకల్లో పాల్గొన్న యువ నాయకులు కాసుల రోహిత్



**కరపత్రం బాన్సువాడ ఏప్రిల్ 06**



బాన్సువాడ పట్టణంలోని రామాలయం, కొల్లూరు, బీర్కూర్ మండల కేంద్రంలోని రామాలయాలలో ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి యువ నాయకులు కాసుల రోహిత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ శ్రీరాముని దయతో సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు కాసుల రోహిత్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా పార్టీ ఆవిరావ దినోత్సవ వేడుకలు..



**కరపత్రం బాన్సువాడ ఏప్రిల్ 06**
బాన్సువాడ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ 42వ ఆరువ దినోత్సవ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండ లక్ష్మీనారాయణ పార్టీజెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 1980 సంవత్సరంలో ఏర్పడిన పార్టీ జాతీయత కోసం మొదటి ప్రాధాన్యత ఇచ్చి రెండవ ప్రాధాన్యత పార్టీకి ఇవ్వాలని నినాదంతో, రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన బిజెపి పార్టీ నేడు 15 రాష్ట్రాలలో అధికారంలో ఉందని, కార్యకర్తల నిబద్ధత జాతీయభావం కారణంగా సాధ్యమైంది అన్నారు. ఎంతోమంది కార్యకర్తలు పార్టీకోసం విశేష కృషి చేశారని పార్టీ కార్యకర్తలు అందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు తూప్తి ప్రసాద్, సీనియర్ నాయకులు చిదుర సాయిలు, లక్ష్మీనారాయణ, మోహన్ రెడ్డి, విట్టల్ రెడ్డి, కోణాల గంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ అశ్విన్ కొండని గంగారం, రామకృష్ణ, సుధాకర్,సాయి రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**



బోధన్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం భాజాపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 35, 37 వార్డు కూడలి, సరస్వతి నగర్ లో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, పట్టణ అధ్యక్షులు బాలరాజు, సీనియర్ నాయకులు ధర్మపురి, హనుమాండ్లు చారి, గుంత గంగాధర్, గోపి కిషన్, భూత్ అధ్యక్షులు రమణాచారి, నరసింహ చారి, యువమోర్చా అధ్యక్షులు గౌతం గౌడ్ , బాలరాజు చారి, విఠల్, కార్యకర్తలు పాల్గొన్నారు.